www.suryaa.com

సూర్య

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 17 | మార్చి | 2025 | పేజీలు : 18



## జాతీయ రహదారి నిర్మాణంలో వేగం పెంచాలి

రహదారి పనుల జాప్యంపై మంత్రి పొన్నం ఆగ్రహం

8 లో





# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**58 లక్షల జీతం తీసుకుని ఫామ్ హౌజ్ లో పండుకుంటే ఎట్ల**

- ఆర్థిక వనరులు పెంచి పేదలకు అండగా నిలుస్తాం
- సంక్షేమ పథకాల అమలులో రాజీపడేది లేదు
- తెలంగాణ కు జాతిపిత తాగుబోతోడు అయితడా ... త్యాగాలు చేసినోళ్లు అయితరా
- కేసీఆర్‌కు లక్ష కోట్ల ఆస్తులు ఎట్ల పెరిగినయో చెప్పాలి
- కేసీఆర్ లక్ష కోట్ల సంపాదన నైపుణ్యం ఏంటో నిరుద్యోగ యువతకు చెప్పాలి
- కాళేశ్వరం కాదది... కూళేశ్వరం
- తాడిచెట్టు అంత పెరిగిన హరీష్ రావుకు ఆవగింజంత తెలివి లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఎయిర్ పోర్ట్, కోచ్ ఫ్యాక్టరి వచ్చింది
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

సూర్యబ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో ని శివుని పల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లా డుతూ రాష్ట్రంలో ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామిలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. వరంగల్ జిల్లా కు ఒక ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. ఓరుగల్లు కు ఒక చరిత్ర ఉందని ఎందరో మహనీయుల పోరాటాల గడ్డ ఓరుగల్లు అని పేర్కొన్నారు. హైద రాబాద్ కు దీటుగా రెండో నగ రంగా వరంగల్ జిల్లా ను అభివృద్ధి చేస్తామని ఇప్పటికే 6500 కోట్లు ఉమ్మడి

మిగతా 5లో..







# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..


వరంగల్ జిల్లా అభివృద్ధికి కేటాయించామని స్పష్టం చేశారు. స్టేషన్ ఘన్ పూర్ ని యోజకవర్గానికి ఇచ్చిన హామి ప్రకారం 800 కోట్ల ను పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా కు మామునూర్ విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ప్రత్యేక కృషి వల్ల వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఎన్నో అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేపట్టి లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు.

### 8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిన గత ప్రభుత్వం ....

గత ప్రభుత్వం 8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిం దని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికి కూడా ఇచ్చిన హామిలను నెరవేరుస్తున్నామని చెప్పారు. తెలంగాణ సాధనలో తొలి, మలి దశలో ఎన్నో ఆటు పోట్లు, అవమానాలతో రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి



చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రొఫెసర్ జయశంకర్ సార్




తెలంగాణ జాతిపితలుగా నిలస్తారని తెలిపారు.




తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని అందుకే వరంగల్ అంటే నాకు ప్రత్యేక అభిమానమన్నారు. వంగల్ ను హైదరాబాద్ కు పోటీ పడేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ సమస్య త్వరలో పరిష్కిస్తామని హామి ఇచ్చారు.



### తెలంగాణ కు జాతిపిత తాగుబోతోడు అయితడా త్యాగాలు చేసినోళ్లు అయితరా...

తెలంగాణకు జాతిపిత తాగుబోతోడు అయితడా ... త్యాగాలు చేసినోళ్లు అయితరా అని సీఎం రేవంత రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జాతి పిత అంటే స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసి ఆశ్రమాల్లో ఉన్న వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన నిరాడంబరంగా ఉన్నారు. ఈయన ఉంటారా అని ప్రశ్నించారు. ఆ జాతిపిత ఎక్కడ ఈ జాతిపిత ఎక్కడ అని అన్నారు. కేసీఆర్ జాతిపిత అంటే పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉంటుందని అన్నారు. జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీనో, ప్రొఫెసర్ జయశంకర్ సారో జాతిపిత అవుతారు గానీ అబద్దాలు చెప్పేటోడు టీవీలు, పేపర్లు పెట్టుకుని లక్షల కోట్లు దోచినోళ్లు జాతిపిత ఎట్లా అవుతారని ప్రశ్నించారు.



### కేసీఆర్ క్యాప్సికమ్ పండించి లక్షలు సంపాదిస్తున్నారంట...

కేసీఆర్ ఫామ్ హౌజ్ లో క్యాప్సికమ్ పండించి లక్షలు సంపాదిస్తున్నారంట ఆ టెక్నిక్ ఏదో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్ కు లక్షల కోట్ల ఆస్తులు ఎట్ల పెరిగినయో చెప్పాలన్నారు. నైపుణ్యం ఎంటో మా నిరుద్యోగులకు చెప్పాల న్నారు. కేసీఆర్ రావడానికి ఇబ్బంది అనిపిస్తే విడతల వారిగా వెయ్యి మందిని ఫామ్ హౌజ్ కు పంపిస్తా ఆ టెక్నిక్స్ మా నిరుద్యోగులకు చెప్పాలని తెలిపారు. వాళ్లు కూడా బాగుపడతారని సంపాదించడం నేర్చుకుంటారని పేర్కొన్నారు.

### 58 లక్షల జీతం తీసుకుని ఫామ్ హౌజ్ లో పడుకుంటారా...

58 లక్షల జీతం తీసుకుని ఫామ్ హౌజ్ లో పండుకుంటారా జీతం తీసుకుని ఎందుకు రారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, డాక్టర్లు ఉద్యోగానికి రాకుండా జీతం తీసుకోవడం ఎక్కడైనా ఉంటుందా ఫామ్ హౌజ్ లో పడకుంటారా జీతం తీసుకుని మీ అనుభవం,



విజ్ఞానం ప్రజలకు పంచరా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అనంతం 1289 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మాఫీ కింద 92 కోట్ల 74 లక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. బ్యాంకు లింకేజ్ కింద వంద కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందచేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రులు, ప్రజాప్రతి నిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల నృత్యంతో బంజారా కళాకారుల ధింసాతో , డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు , ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రాష్ట్ర గీతాలాపనలో పాల్గొన్నారు.



# ఏడవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



టేకుమట్ల మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడమే లక్ష్యంగా రిలే నిరాహార దీక్షల కు మద్దతుగా ఎమ్మెస్ పి జిల్లా నాయకులు కన్నూరు సారయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు ఏడవ రోజుకు చేరాయి. ఇట్టి దీక్షలకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ, రేణి కుంట్ల సంపత్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకై పోరాటాలు చేస్తున్న సందర్భంగా ఎట్టకేలకు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలను ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునివ్వడం జరిగింది అట్టి తీర్పును అనుసరించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా ఈ దేశంలో తెలంగాణ ముందు వరుసలో ఏబిసిడి వర్గీకరణ మేమే చేస్తామని నీతి మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి గురై మాదిగలకు అన్యాయం చేస్తున్నారు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నైనా ఏబిసిడి వర్గీకరణ 11 శాతం చేయకపోతే రానున్న రోజుల్లో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని వారు తెలిపారు అదేవిధంగా మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు అన్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించి గ్రూపు వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ వెల్ఫేర్ మరియు అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గౌరవాధ్యక్షులు మచ్చ సారయ్య మాదిగ టౌన్ అధ్యక్షులు మచ్చ సర్వోత్తమ్ మాదిగ నాయకులు పాల శంకర్ మాదిగ, రేణిగుంట్ల బాబు మాదిగ, అందే కుమార్ మాదిగ, శాస్త్రాల తిరుపతి మాదిగ, దాసారపు సదయ్య మాదిగ,సరిగోమ్ముల ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క గురించి మాట్లాడే అర్హత మీకు లేదు

## తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇరుప సునీల్ దొర



తాడ్వాయి మర్చి 16మేజర్ న్యూస్ సూర్య: ఆదివాసి మహిళా మంత్రి సీతక్క పై మాట్లాడే అర్హత ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు గారికి లేదు అని మాజీ సర్పంచ్ ఇర్పా సునీల్ దొర అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూలక్ష్మణ్ బాబు ఖబడ్దార్ బిడ్డ శుక్రవారం సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క మీద మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలి. లేదంటే నిన్ను ఉరికించి కొడుతం అని ఆయనకు సవాల్ విసిరారు.కరోనా కష్ట కాలంలో కానరాని దొరలకు 10 సంవత్సరాల కాలంలో ఇసుక దందా,దోపిడీ చేసిన మీరు మా సీతక్క మీద మాట్లాడుతుంటే హాస్యపదంగా ఉందని గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా ములుగు నియోజకవర్గాన్ని , ఏటూరు నాగారంలోని ప్రజాలను పట్టించుకున్న దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా చెప్పడి.? సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం మీకు మంచిది కాదు మంత్రి గా ఉండి ఏం చేస్తున్నారు.అని అంటున్నారు.సీతక్క చేస్తున్న అభివృద్ధి ఏటూరునాగారం కు 6.5 కోట్లతో బస్సు డిపో,మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్,ఏటూరు నాగారం నుండి డబుల్ రోడ్డు మంజూరు,మంగపేటకు 10 కోట్లు,కన్నాయి గూడెం కు 15 కోట్ల అభివృద్ధి కాదని ఇప్పటికైనా ఆమెపై ఆరోపణలు మానుకోవాలని అన్నారు..

# అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ మంత్రుల దిష్టిబొమ్మ దగ్ధం



కాటారం, మార్చి16, మేజర్ సూర్య న్యూస్: టిపిసిసి పిలుపుమేరకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందునే ఉన్నత వర్గాల ఎమ్మెల్యేలు అతని పోడియంపై విరుచుకుపడి అగౌరవపరచడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సభ మర్యాదలు పాటించకుండా స్పీకర్ను ఎమ్మెల్యేలను అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి దళితులనే ముఖ్యమంత్రి చేస్తాను అని చెప్పి అబద్ధ హామీలతో గద్దెనెక్కిన ఆనాటి నుండి నేటి వరకు దళితులను చిన్నచూపు చూస్తూ వారి స్వార్థ ప్రయోజనాలకు మాత్రమే వాడుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితలు అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లడమే నిదర్శనమే ఎస్సీ వర్గీకరణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీర్, కామిడీ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, కోడి రవికుమార్,రఘురాం నాయక్, ఆత్మకూరి కుమార్ యాదవ్, శ్రీకాంత్ నాయక్, రాజబాబు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరు ఎల్ఆర్ఎస్ పథకం 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## మరిపెడ మున్సిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి

## - ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన లబ్దిదారునికి రసీదు అందజేత

మరిపెడ,మార్చి 16, మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ అర్హులైన ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ పథకం 25 శాతం సబ్సిడీని సద్వినియోగం చేసుకొని లే అవుట్ను క్రమబద్ధీకరించుకోవాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కె.నరేష్ రెడ్డి అన్నారు.అధివారం మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఎల్ఆర్ఎన్ ఫీజు చెల్లించిన లబ్ధిదారునికి రషీదును అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎన్ ఫీజు చెల్లించి లబ్ధిదారులు ప్రొసిడింగ్ కాపీలను పొందు తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన లే అవుట్ క్రమబద్ధీకరణ ఎస్ఆర్ఎస్ పథకం 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకుని లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు మార్చి 31లోగా క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ వర్తిస్తుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు ఏమైనా'సందేహాలు ఉంటే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను సంప్రదించిసందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ప్రకటించిన ఎల్ఆర్ఎస్ లో 25 శాతం రాయితీని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేటి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

## తహసీల్దార్ కే విజయలక్ష్మి



టేకుమట్ల మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: నేడు( సోమవారం) టేకుమట్ల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టేకుమట్ల తహసిల్దార్ కే విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కే విజయలక్ష్మి మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని టేకుమట్ల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజావాణిలో వచ్చిన వినతులను సంబంధిత ఉన్నతాధికారులకు పంపించడం కోసం తప్పకుండా హాజరు కావాలని తహసిల్దార్ కే విజయలక్ష్మి సూచించారు. మండలంలోని ప్రజలు నేటినుండి ప్రతి సోమవారం టేకుమట్ల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద దరఖాస్తులు సమర్పించాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎవరు వెళ్లకూడదని తహసిల్దార్ కే విజయలక్ష్మి తెలిపారు.

# ముస్లిం సామాజిక వర్గానికి మంత్రి పదవి కేటాయించాలి

## అర్హులైన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

## తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజోద్దీన్



పరకాల ,మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య : ముస్లిం లకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవీతో పాటు, నామినేటెడ్ పదవులను ఇచ్చే విధంగా చూడాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ తాజోద్దీన్డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం లకు ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చలేదని తెలిపారు. అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరి గిందని అన్నారు. అందులో ముస్లిం సామాజిక వర్గం కీలక పాత్ర పోషించిందని అన్నారు. ముస్లిం ల అభివృద్ధి తో పాటు వారికి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫయాజు ద్దీన్ ముఖ్యమంత్రి కి ఎన్నో మార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. ఫయాజుద్దీన్ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని ముస్లిం సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వై ఎస్ రాశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం లకు 4 శాతం రిజర్వేషన్ కల్పించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ముస్లిం సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చి మంత్రి పదవీతో పాటు, నామినేటెడ్ పదవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# నష్టాల ఊబిలో రైతన్న.. మిర్చిని కొనేవాళ్లే లేరు...!

### ముందు పోతే గొయ్యి ..
### వెనక్కి వెళితే నుయ్యి అన్నట్లు రైతుల పరిస్థితి


వెంకటాపురం నూగూరు మార్చ్ 16 సూర్యా మేజర్ న్యూస్ : ముందు పోతే గొయ్యి .. వెనక్కి వెళితే నుయ్యి అన్నట్లు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏ పంట వేసుకున్న నష్టాల ఊబిలో రైతన్ననే కుదిపేస్తుంది తప్ప లాభాలు కనిపించడం లేదు. అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్టు అప్పుల్లో రైతు కూరకబోతున్నాడు. ములుగు జిల్లాలో దాదాపు వేల ఎకరాలకు పైగా మిర్చి సాగు చేశారు. అందులో వెంకటాపురం మండలం లో దాదాపు వేలకు పైగా మిర్చి పంటను సాగు చేసుకుని రైతులు అల్లాడుతున్నారు. గత ఏడాది కూడా ఇదే పరిస్థితి ఉండటంతో ఏసీ కోల్ స్టోరేజ్ లో మిర్చిని నిలువ చేసుకొని సరైన ధర కోసం ఎదురుచూస్తున్నారు. ఏసీ కోల్ స్టోరేజ్ లో ఉన్న మిర్చిని ఈనాటి వరకు అమ్ముకోలేదు. ఏడాది కూర అధిక దిగుడు వచ్చినప్పటికీని గిట్టుబాటు ధర లేక ఇంకా రైతు కల్లాలోనే ఉంచుకున్నాడు. మరికొందరు తక్కువ ధరలకు అమ్ముకుని చేసిన అప్పులను తీర్చుకుంటున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరి దారుణంగా మారింది. మిర్చి సాగు చేసుకున్న గిట్టుబాటు ధర లేకపోవడం, . ఏ పంట సాగు చేసిన నష్టమే తప్ప లాభదాయకం ఎక్కడ కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్న ప్రభుత్వం మాత్రం రైతుకు ఒక నయా పైసా కూడా నష్టపరిహారం ఇవ్వలేదని ఆయా గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతులను దృష్టిలో పెట్టుకుని నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. లేదా కనీసం గిట్టుబాటు ధర కల్పించి మిర్చిని కొనుగోలు చేసి అప్పుల్లో కూరుకుపోయిన రైతులను కాపాడాల్సిన పరిస్థితి ఉందని రైతులు అంటున్నారు.

# ఓరుగల్లు అభివృద్ధి కి కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం


**తెలంగాణలో బీజేపీ జెండా ఎగుర వేసి**
**సీఎం సీటు కైవసం చేసుకున్న రోజే అటల్ కు నిజమైన నివాళి**
**పోరాటాల ఖిల్లా ఓరుగల్లు జిల్లాలో**
**అత్యధిక ఎమ్మెల్యే సీట్లు గెలవాలి**
**మాజీ గవర్నర్ , బిజేపి నాయకులు సిహెచ్ విద్యాసాగర్ రావు**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య, కేంద్ర ప్రభుత్వం ఓరుగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉందని అందుకే ఎన్నో పథకాలు ఇస్తుందని మాజీ గవర్నర్, బిజేపి నాయకులు సిహెచ్ విద్యా సాగర్ రావు అన్నారు. మాజీ ప్రధానమంత్రి భారత రత్న అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా బిజేపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ సెంటర్ లో మాజీ ఎంపి , అటల్ జీ



శతజయంతి ఉత్సవాల కో ఆర్డినేటర్ ఆచార్య అజ్మీర సీతారాం నాయక్ అధ్యక్షతన అటల్ జి యాదిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా హాజరైన మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని బిజేపి జెండా ఎగుర వేసి సీఎం సీటు కైవసం చేసుకున్న రోజే అటల్ కు నిజమైన నివాళులు అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ విస్తరిస్తుంది కానీ తెలంగాణ లో ఎందుకు సాధ్యం కావడం లేదో నాయకులు ఆలోచించుకోవాలన్నారు. పోరాటా ఖిల్లా ఓరుగల్లు జిల్లాలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు ఇప్పటికైనా గెలవాలని ఆ దిశగా నాయకులు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అటల్ బిహారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్క బిజేపి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. భారత జాతి గర్వించదగిన గొప్ప నేత అటల్ బిహారి వాజ్పేయి అన్నారు. వాజ్ పేయి దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టిన గొప్ప నాయకుడు, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి నేత అని పేర్కొన్నారు. ప్రధానిగా సైనిక శక్తిని , రక్షణ రంగాన్ని ఎంతగానో బలోపేతం చేశారని చెప్పారు. దేశం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటి ద్వారా అభివృద్ధి చెందుతుందని గ్రహించి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటి పెంచారని తెలిపారు. జాతీయ రహదారుల రూప కల్పన లో తన ముద్ర మరువలేనిదని, వాజ్ పేయి తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన మహానుభావుడని అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, గంట రవికుమార్, మాజీమేయర్ టి. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, నిశిధర్ రెడ్డి, చందుపట్ల కిర్తి సత్యపాల్ రెడ్డి,బలరాం వెంకటేశ్వర్లు, సోడా రమేష్, కార్పొరేటర్ గురుమూర్తి, శివకుమార్, దొంతి దేవేందర్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

### శ్రీ నేతాజీ హై స్కూల్ కరస్పాండెంట్
### ఉడుత సాంబయ్య యాదవ్
### ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సమావేశం

గణపురం రూరల్ మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని



మండలంలోని బసవరాజుపల్లి శ్రీ నేతాజీ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ అన్నారు. ఆదివారం శ్రీ నేతాజీ హై స్కూల్ లో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుంటున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థుల తో పాటు పాఠశాలలో చదువుతున్న మరికొందరు



విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా



ఇష్టంతో చదివినప్పుడు ఉన్నతమైన స్థానానికి చేరుకోగలుగుతారని, ఇప్పటివరకు చదివింది ఏమాత్రం వృధా కాదని పరీక్షల సమయంలో ధైర్యంతో , ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం మీదే అవుతుందని ఆయన అన్నారు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ , విశ్రాంతిని విశ్రాంతిని మంచి ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు జరిగింది. కష్టపడి చదువుకొని మన పాఠశాలకు ,జిల్లాకు ,రాష్ట్రానికి మన దేశానికి సేవలు అందించే బాధ్యతగల భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ను రెండవ రాజధానిగా తీర్చి దిద్దుతాడు

**800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు శుభసూచకం**

**నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాలు చేసింది**

**మంత్రులు కొండా సురేఖ,ధనసరి సీతక్క, ఎంపీ కడియం కావ్య**



స్టేషన్ ఘనపూర్, మార్చి 16,మేజర్ న్యూస్ (సూర్య):సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ను రెండవ రాజధానిగా తీర్చి దిద్దడం ఖాయమనిస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని అటవీ అండ్ పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ధనసరి సీతక్క, ఇంచార్జ్ మంత్రి, రెవెన్యూ గృహ నిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ కడియం కావ్య అన్నారు.ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని శివునిపల్లి గ్రామ శివారున ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కార్యక్రమంలో చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ధనసరి సీతక్క,కొండా సురేఖ,ధనసరి ఎంపీ కడియం కావ్యలు పాల్గొని మాట్లాడారు.మంత్రి కొండా సురేఖ ప్రతి క్షణం తెలంగాణ ప్రజలు, వరంగల్ బిడ్డల కోసం కష్టపడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి తాము అంతా అండగా ఉంటామన్నారు.వరంగల్ ను సొంత ప్రాంతం లా చూస్తున్న సీఎం కు కృతజ్ఞతలు చెప్పారు.గత ప్రభుత్వంలో స్టేషన్ ఘన పూర్, వరంగల్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారురేవంత్ రెడ్డి సీఎం అయ్యాక వరంగల్ ను తన సొంత ప్రాంతంలా అభివృద్ధి చేస్తున్నారన్నారుతన సహచర మంత్రి సీతక్క కూడా ఇక్కడ మహిళా అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వరంగల్ ను రెండో రాజధాని లాగా అభివృద్ధి చేయడం మాకు సంతోషమన్నారు.సీఎంమా ప్రాంతానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.వరంగల్ ఒక మంచి టూరిజం స్పాట్ లాగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరారు.రాణి రుద్రమ దేవి, సమ్మక్క-సారక్క లాంటి గొప్పగొప్ప మహిళా మణులు ఏలిన గడ్డ వరంగల్ అని అన్నారు.రేవంతన్న మాట ఇస్తే తప్పరని పాత వరంగల్ ను కొత్తగా సరికొత్తగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం అసెంబ్లీలో ఇచ్చిన ప్రసంగాన్ని చూస్తే, ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో అందరికీ అర్థం అవుతుందన్నారు.ఎయిర్ పోర్టు, టెక్స్టైల్ పార్కు కూడా త్వరలో రాబోతున్నాయని పేర్కొన్నారు వీటి కోసం సీఎం ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం వెంట తాము అందరం ఉంటామని చెప్పారు. మంత్రి ధనసరి సీతక్క ప్రభుత్వం అంటేనే అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, స్వయం సహాయక సంఘాలకు అన్ని బాధ్యతలను అప్పగించారు.ఇప్పటివరకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందిం చామని, మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు.









వరంగల్ ఎంపీ కడియం కావ్య రాష్ట్రంలో బీసీ కులగణనతో చరిత్రను ప్రభుత్వం సృష్టించిందని,




30 ఏళ్ల నుంచి కానటువంటి ఎస్సీల వర్గీకరణలో ఒక విప్లవాత్మక మార్పు తేవడం జరిగిందని, రాష్ట్రంలో జరిగే అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, విద్య, వైద్యం, వ్యవసాయ, అలాగే పారిశ్రామిక రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మహిళా స్వాలంబన దిశగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకిచ్చిన హామీలను నెరవర్చడానికి కృషి చేస్తున్నారన్నారు. సీఎం సహకారంతో ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి గత పాలనలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, ఈ ప్రభుత్వం ఎస్డీఎఫ్ నిధులు కేటాయించి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలన్నారు.ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.పిన్న వయసులోనే రేవంత్ రెడ్డికి సీఎం గా అవకాశం వచ్చిందని ఈ అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకుంటారని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రతిపక్షాలతో టీ ట్వంటీ మ్యాచ్ ఆడుతున్నారని తెలిపారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు 800 కోట్లు మంజూరు చేసిన సీఎం కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాగరాజు,నాయిని రాజేందర్ రెడ్డి,సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్,డీసీపీ రాజమహేంద్ర నాయక్,జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు, డీపీవో నాగపూరి స్వరూప,ఆర్డీవో డి ఎస్ వెంకన్న,మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం ఏర్పడినాటి నుండి ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎప్పుడు వచ్చి ఉండవు

### ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జనగామ ప్రతినిధి, మార్చి 16 (మేజర్ న్యూస్); స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇంత పెద్ద మొత్తంలో (800) కోత రూపాయల నిధులు ఎప్పుడు వచ్చి ఉండవని వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం శివుని పల్లి గ్రామంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సీఎం బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఒకే దఫా ఎనిమిది వందల కోట్ల రూపాయలతో వివిధ పనులకు శంకుస్థాపన చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం కడియం శ్రీహరికి ఇస్తున్న సముచిత స్థానానికి గుర్తు అన్నారు. రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా తెలంగాణ ప్రాంతాన్ని చిత్రీకరించిన బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని లూటీ చేసి అప్పుల మేము చేసి కుటుంబ పాలన కొనసాగించాలని పొంగులేటి మండిపడ్డారు. తాను రెవెన్యూ మంత్రిగా గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రెవెన్యూ లోటు చూస్తే ప్రభుత్వ పరిపాలన చేయగలుగుతామా అన్న డౌట్ వచ్చిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడమే ప్రభుత్వ పనిగా మిగిలిందని అన్నారు. బావా బావమరిదిలు కలిసి రాష్ట్రాన్ని కుటుంబానికి దోచిపెట్టరని అన్నారు. ఎనిమిది వందల పంతొమ్మిది వేల కోట్ల రూపాయల అప్పులను తీసుకొచ్చి దాంట్లో ఒక లక్ష కోట్లు దోచుకున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే తమపై సెటైర్లు వేస్తూ విమర్శలకు గురి చేస్తూ ప్రజలను అయోమయంలో పడేయడానికే బిఆర్ఎస్ నేతలు పడరాని పాట్లు పడుతున్నారని ఆయన విమర్శించారు. అభివృద్ధిని అభినందించాల్సింది పోయి విధ్వంసకరంగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదలను ఆదుకునే ప్రభుత్వమని చెప్పిన అంశాల్ని కాకుండా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా ఎన్నికలకు ముందే ఇచ్చిన హామీలన్నీటిని అమలు చేసేందుకై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన అన్నారు.



## స్టేషన్గన్పూర్ సీఎం రేవంత్ రెడ్డి

## బహిరంగ సభ హైలెట్స్

జనగామ ప్రతినిధి, మార్చి 16 (మేజర్ న్యూస్); స్టేషన్గన్పూర్ నియోజకవర్గం లోని శివుని పల్లెలో నిర్వహించిన బహిరంగ సభ హైలెట్స్ ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పీ 1: 40 కి సభా ప్రాంగణానికి (చాప్టర్) హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. హెలికాప్టర్ ఆగిన పిదప 1: 43 కి హెలికాప్టర్ నుండి కిందికి దిగారు. 1: 45 వరకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ లోకి ప్రవేశించారు, 1: 46 నుండి 1: 51 వరకు స్టాల్స్ సందర్శించి 1: 57 వరకు సభా ప్రాంగణాన్ని చేరుకున్నారు 1: 58 కి సభాధ్యక్షులు కడియం శ్రీహరి, కడియం కావ్య లు కలసి ముఖ్యమంత్రి కి శాలువాతో సన్మానించి పూల బొకేని అందించి స్వాగతం పలికారు. 2:0 గంటలకు ముఖ్యమంత్రి వేదికపై జ్యోతి ప్రజ్వలన చేశారు. 2:4 గంటలకు నియోజకవర్గంలోని ఎనిమిది వందల కోట్ల రూపాయల సంబంధించిన పనులను డిజిటల్ ఆవిష్కరణల ద్వారా ప్రారంభోత్సవాలు చేశారు.2:54 గంటలకు మొదలైన సీఎం ప్రసంగం 3: 28 నిమిషాలకు ముగిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన అంతసేపు ఒకవైపు తండ్రి ఒకవైపు కూతురు చేతులు కట్టుకొని సీఎం కు ఇరు పక్కల నిలబడ్డారు. నియోజకవర్గ సమావేశంలో కేవలం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య, ఇన్చార్జి మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి కొండా సురేఖ లకు మాట్లాడే అవకాశం తప్ప మరి ఎవరికి లేదు. హెలిపాడ్ వద్దనే అందర్నీ మంత్రులను ఎమ్మెల్యేలను కడియం శ్రీహరి ద్వారా ఎమ్మెల్యేలను ముఖ్య నాయకులను సీఎంకు కల్పించారు. ఉపన్యాసం అయిపోయిన తర్వాత కడియం శ్రీహ రి నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన , కులాల వారీగా సీఎంకు పరిచయం చేస్తున్న సందర్భంలో వారి వారి కులాలకు సంబంధించిన వస్తువులను సీఎంకు బహుకరించేందుకు ప్రయత్నించారు. జనగామ కలెక్టర్ జ్ఞాపికను అందజేశారు.



## హెలిపాడ్ వద్ద సీఎంకు ఐఏఎస్ ల ఘన స్వాగతం



జనగామ ప్రతినిధి, మార్చి 16 (మేజర్ న్యూస్); జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శివుని పెల్లి గ్రామంలో ఆదివారం ఐఏఎస్ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెలిపాడ్ వద్ద ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో పాటు ఐఏఎస్ అధికారులు జనగామ కలెక్టర్, హనుమకొండ కలెక్టర్, వరంగల్ కలెక్టర్ లతోపాటు పలువురు అదనపు కలెక్టర్లు సీఎంకు పూల బొకేలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు.



## జాతరలో తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

గీసుగొండ మార్చి16 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని ప్రసిద్ధమైన కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరలో వరంగల్ జిల్లా రంగసాయిపేటకు చెందిన కెడాల నరేష్ తన భార్య పిల్లలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చి దేవుడి దర్శనం చేసుకొన్న అనంతరం షాపింగ్ చేస్తున్న క్రమంలో తన 3 సంవత్సరాల బాబు జస్విత్ చంద్ర తప్పిపోయాడు.ఇదే విషయం గీసుగొండ పోలీసులకు సమాచారం అందించగా గీసుకొండ సిఐ మహేందర్ వెంటనే స్పందించి ఎస్ ఐ కె.కుమార్ ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి తప్పిపోయిన బాలుడి ఆచూకి తెలుసుకొని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### తాహసిల్దార్ నాగరాజు



కాటారం, మార్చి 16, మేజర్ సూర్య న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహసిల్దార్ నాగరాజు ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు ప్రజావాణి కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# కేటీఆర్ జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మలు దగ్ధం



## జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుచిత వాక్యానాలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే గుంటకల్ల జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు చిత్తుగా ఓడించిన, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు, కేటీఆర్ కు దొర అహంకారపు ధోరణి మారడం లేదని, దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అత్యున్నతమైన స్థానంలో కూర్చుని సభా వ్యవహారాలు నడిపిస్తున్న దాన్ని జీర్ణించుకోలేక బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీష్ రెడ్డిలు అహంకారపూరితమైన ధోరణితో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను తక్కువ చేసి మాట్లాడడం హేయమైన చర్యని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన ప్రతి వ్యక్తి అత్యున్నతమైన స్పీకర్ స్థానాన్ని గౌరవించాలని, కనీస సభా మర్యాద తెలియని వ్యక్తులు ఎట్లా మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యారో అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సత్తి గౌడ్ ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకుడిగా ఉన్న దళితుడైన భట్టి విక్రమార్కని కూడా ఇలానే అవమానపరిచారని, ప్రతిపక్ష పాత్ర లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిడిపి ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ లో కలుపుకొని ప్రజాస్వామ్యాన్ని కూనిచేసిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఆయన గుర్తు చేశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో, కనీసం వారి పేర్లు నమోదు చేసుకోకుండా ఉండడం బీసీల పట్ల, దళితుల పట్ల ఎంత ప్రేమ ఉందో స్పష్టమవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం. బొల్లికొండ రాజయ్య మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య.కనుమరుగుల సదయ్య.మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు సదానంద.బండి రవి.ఎడ్ల రమేష్.వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లద్దునూరి ఐలయ్య.యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్గూరి అనిల్.మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కుమ్మరి రమాదేవి.అధ్యక్షులు పేరుమాండ్ల క్రాంతి.గొల్లపల్లి వెంకటేశ్వర్లు.గజ్జి రమేష్.అల్లం ఓదెలు మండల నాయకులు పోల్ దాసరి రాజేశం.వంగ కుమార స్వామి.కూర వెంకట రాజి రెడ్డి.వంగ నరేష్.ఏలబోయిన రాజేందర్.సోరుపాక సదానందం.కోరే చందు.నల్లబెల్లి మొండయ్య.దాసరి కుమార స్వామి.కురె ప్రభాకర్.దుర్గయ్య.మండల యువజన కాంగ్రెస్ నాయకులు నాగుల నరేందర్,ఇరవేణ అజయ్, బొండ్ల మహేష్,జంగిటి రాజు,భాషవెన రాజేందర్,కొడగాని అనిల్,పెసరు విఘ్నేష్,కూర అజయ్ సింహ రెడ్డి.సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ చిలక రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంత్రి సీతక్క పై ఆరోపణలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి మర్చి 16మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి చూసి ఓర్వలేకనే మంత్రి సీతక్క పై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం రోజున ఏటూరునాగారం లో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు మాట్లాడిన మాటలు కచ్చితంగా వెనక్కి తీసుకోవాలిలేదంటే తప్పుడు మాటలు మాట్లాడినందుకు గాను చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. గత పదేండ్లు అధికారంలో ఉన్నపుడు ఇసుక దందా లు,భూకబ్జాలు చేశారే తప్ప ఏనాడైనా ప్రజల గురించి కానీ అభివృద్ధి వైపు కానీ చూశార?తాడ్వాయి మండలములో నీ లింగాల,బందాల గ్రామాలలో రోడ్లు అప్పుడు ఏవిధంగా కనీసం తెలుసా నీకు,ఇప్పుడు మంత్రి సీతక్క చొరవతో ఆ గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకొని రోడ్లు వేయించారు. ములుగు జిల్లా ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువస్తుంటే పిచ్చి కూతలు కుస్తూ చిల్లర రాజకీయం చేస్తున్నది నువ్వు కదా.ఆదివాసి మహిళా మంత్రి అయినందుకు నువ్వు జీర్ణించుకోలేక ఇలా మతి పోయి నోటికి ఏది వస్తె అది మాట్లాడుతూ శునకందం పొందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సిసి రోడ్లు10 సంవత్సరాలు పూర్తి చేయకుండా ఉన్నటువంటి రోడ్లను ఈ 15 నెలల్లో పూర్తి చేసిన ఘనత సీతక్కది.హాస్పిటల్స్ కట్టలేని ఏరియాలో కూడా కంటైనర్ హాస్పిటల్ పెట్టించింది.కంటైనర్ పాఠశాలలు మీ ప్రభుత్వ హయాంలో కొండాయి బ్రిడ్జి నాణ్యత లోపంతో కట్టడం వల్ల కూలిపోతే ఆ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదల చేపించింది. ఏటూరునాగారం మండలంలోని సొంత ఊరిలో సెంటర్ లైటింగ్స్, ఏటూరునాగారం రామన్నగూడెం రోడ్డు మీరు పూర్తి చేయకుండా మధ్యలో వదిలేస్తే ఆ రోడ్డును పూర్తి చేసిన చరిత్ర సీతక్కదాని బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వరదలు వచ్చి కొట్టుకపోయినా ఇండ్లు ఎన్నో ఉన్నాయి ఒక్క కుటుంబానికి ఇల్లు కట్టించిన చరిత్ర మీకున్నదా లక్ష్మణరావు.?కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరు గత ప్రభుత్వ హయాంలో ఇసుక



మాఫియాతో పొందినటువంటి లబ్ధి ఇప్పుడు చేకూర్చడం లేదనే ఒక కక్షతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారనేది జిల్లా ప్రజలు గమనించాల్సిన అవసరం ఉన్నది.మీ కుటుంబంలో ఒక మినిస్టర్ ఉండే తర్వాత పది సంవత్సరాల కాలంలో పెద్ద నాయకుడిని అని చెప్పుకుంటూ తిరిగిన నువ్వు ఏటూరునాగారం కు ఒక్క పని మీరు చేసింది ఏమిటో చెప్పగలరు. ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీల గూడాలలో వేస్తున్నటువంటి రోడ్లను చూసి వారు పొందుతున్నటువంటి 500 రూపాయల బోనస్ను,గ్యాస్ సిలిండర్ అనవసరమైన మాటలు మాట్లాడి తప్పుడు మాటలు మాట్లాడితే కచ్చితంగా దీని పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేమ్ లచ్చుపటేల్,సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, సింగిల్ విండో డైరెక్టర్ రంగరబోయిన జగన్,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్,మండల నాయకులు జాజ శివ , ఆలేటి జైపాల్ రెడ్డి, బండారి చంద్రయ్య , రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను బీఆర్ఎస్ నాయకులు

# పదేపదే అవమానించడం బాధాకరం

**అధికారము పోయిన బిఆర్ఎస్ నాయకులకు అహం తగ్గలేదు**

**బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ పార్టీ**

**జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**

**స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై బిఆర్ఎస్**

**ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి బొమ్మ దగ్ధం**

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 15 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రాములో స్పీకర్ పై బిఆర్ఎస్ ఏమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల





అశోక్ మాట్లాడుతూ దళితులను అవమానించడమే బీఆర్ఎస్ పని అని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై పైడాకుల అశోక్ మండిపడ్డారు. అట్టడుగు వర్గాల ప్రజలు ఇప్పుడిప్పుడే అధికారంలో భాగస్వామ్యం అవుతున్నారని, అది చూసి తట్టుకోలేక అవమానకరంగా మాట్లాడుతున్నారని అన్నారు. నువ్వు స్పీకర్.. స్పీకర్ లా కూర్చోవడమే నీ పని, వేరే అధికారాలు లేవు అని ఏక వాక్యంతో సంభోదించడం ఎత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. స్పీకర్ కు విశేషమైన అధికారాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొన్ని వర్గాలకు, కొన్ని కుటుంబాలకు మాత్రమే గౌరవం ఉంటుంది అన్నట్లుగా.. మీకు గౌరవం లేదన్నట్లుగా నీకు.. నీకు.. అని ఏకవచనంతో మాట్లాడారు. గవర్నర్ ను కాంగ్రెస్ కార్యకర్త అన్నారు. ఇది ఏ రకమైన సంస్కృతి అని ఆయన అన్నారు. 10 యేండ్లలో మీరు చెయ్యలేని అభివృద్ధి 10 నెలలో మేము చేస్తే కండ్లు ఒరువక కారు కూతలు కూస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్**

**ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య**

మల్హర్, మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాక, రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ ను అవమాన పరిచిన ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చెసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు జగదీష్ రెడ్డినీ అసంబ్లీ నుంచి, ఎమ్మెల్యే సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చెయ్యాలని కోరారు. బిఆర్ఎస్ కు దళితులంటే చిన్న చూపని,దళిత వర్గాలంటే ఎందుకంత కోపమని ప్రశ్నించారు. ఇప్పటికైనా



బిఆర్ఎస్ తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య,మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు,జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,కేసారపు చెంద్రయ్య, కుంట సది, దుర్గాప్రసాద్, రాజ సమ్మయ్య, బండ విష్ణువర్ధన్ రెడ్డి,మెరుగు రాజయ్య,తిర్రి సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన సీపీ



హనుమకొండ, మార్చి 16 ,మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి గ్రామ శివారులో ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆదివారం మధ్యాహ్నం సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు





# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల అపన్నస్తం

**పాలకుర్తి నియోజకవర్గ శాసన**

**సభ్యురాలు మామిడాలయశస్విని రెడ్డి**

తొర్రూరు మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అపన్నస్తం మని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో తొర్రూరు రాయపర్తి పెద్దవంగర మండలాలకు చెందిన 104 మంది సీఎం సహాయనిధి లబ్ధిదారులకు మొత్తం రూ. 33,93,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. . అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శంకుస్థాపనలు

### జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రూ. 630.27 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

స్టేషన్ ఘన్ పూర్, మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన.. ప్రగతి బాట బహిరంగ సభలో రూ. 630.27 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనుల శిలాఫలకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేశారు. ఘనపూర్ (స్టేషన్)లో పలు అభివృద్ధి పనులకు గాను రాష్ట్ర ప్రభుత్వం 630.27 కోట్ల నిధులు మంజూరుచేసింది. ఇందులో భా గం గానే విద్యా శాఖకు సంబం. దించి జాఫర్గడ్ మండలం, కోనా యచలం గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ఇండియా సమీకృ త రెసిడెన్షియల్ పాఠశాలల సము దాయానికి, అలాగే నియోజకవర్గ కేంద్రంలో రూ. 5.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, ఆరోగ్య శాఖకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో రూ. 45.5 కోట్లతో 100 పడకలఆస్పత్రి భవనానికి, ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి నియోజకవర్గ కేంద్రంలో రూ. 26 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయాల సముదాయానికి, నీటి పారుదల శాఖకు సంబంధించి రూ.148.76 కోట్లతో జేసీఆర్డీఎల్ఐఎస్ ఫేస్ - 2 కింద ఆర్ఎస్ ఘనపూర్ మెయిన్ కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణ పనులకు, నియోజకవర్గంలోని ప్రజాపాలన గ్రామసభ మోడల్ గ్రామాల్లో రూ. 25.6 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, పీఆర్ శాఖ ఆధ్వర్యంలో₹ సీసీ రోడ్ల కోసం రూ. 38.5 కోట్లు, విద్యుత్ శాఖకు₹ సంబంధించి రూ. కోటితో నియోజకవర్గ పరిధిలో టీజీఎన్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయానికి, అలాగే రూ. 2.26 కోట్లతో రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.29 కోట్లతో జాఫర్గడ్ మండలం, సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.5 కోట్లతో చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.48 కోట్లతో రఘునాథపల్లి మండలం, ఫతేషాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 1.48 కోట్లతో ధర్మసాగర్ లో రాయగూడెం ఉప కేంద్రం ప్రారంభోత్సవం, గిరిజన సంక్షేమ శాఖ కు సంబంధించి రూ. 23.89 కోట్లతో బంజారా భవన్, బీటీ రోడ్ల నిర్మాణం, కుడా కింద రూ. 1.76 కోట్లతో పెద్దపెండియాల్ గ్రామంలో రోడ్ల విస్తరణ పనులు, అదే విధంగా రూ. 2.10 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బస్సులు, ₹ఉద్యాన వన శాఖ కు సంబంధించి ఆయిల్ సీడ్ కలెక్షన్ సెంటర్ కోసం రూ. 0.65 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి మంత్రులు,ఎం.పిలు, శాసన సభ్యులతో కలిసి వర్చువల్ ద్వారా శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు,పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ రహదారి నిర్మాణంలో వేగం పెంచాలి

### రహదారి పనుల జాప్యంపై మంత్రి పొన్నం ఆగ్రహం
### జాతీయ రహదారి పనులను పరిశీలించిన మంత్రి
### నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు
### కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు వ్యతిరేకం కాదు
### రాష్ట్ర, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, మార్చి 16(మేజర్ న్యూస్ సూర్య): ఎల్కతుర్తి-మెదక్ జాతీయ రహదారి నిర్మాణంలో వేగం పెంచాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో జాతీయ రహదారి నిర్మాణ పనులను ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి పనుల జాప్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముల్కనూర్ లోని అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపాన్ని ఎమ్మెల్సీ కోదండరాం, ఇతర ముఖ్య జేఏసీ నేతలతో సమావేశం ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి ఇబ్బంది లేకుండా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జాతీయ రహదారి పనులపై జిల్లా కలెక్టర్, జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. భీమదేవరపల్లి మండలంలో పీవీ స్మృతి వనం, నవోదయ స్కూల్ పనులపై జిల్లా కలెక్టర్ రివ్యూ చేశారని చెప్పారు. మండలంలో తాగునీటి సమస్య లేదని, నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రౌండ్ వాటర్ తగ్గితే ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలకు సిద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను నాయకులు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి, ప్రజలు తిరస్కరించిన ఇంకా వారు అధికారంలో ఉన్నామనే భావనతో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం ఇస్తున్నామని, ప్రజాస్వామ్య బద్ధంగా పరస్పర విమర్శలు చేసుకునే హక్కు అందరికీ ఉందని, పరిధి దాటి విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని హెచ్చరించారు. ఎక్కడ మా ప్రభుత్వం ప్రజాస్వామికంగా వ్యవహరించడం లేదని స్పష్టం చేశారు. కానీ కొన్ని వీడియోలు కుటుంబ సభ్యులపై వ్యక్తిగతంగా, అశ్లీలమైన భాషతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీ కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడితే, దాన్ని మీరు సమర్థిస్తే ఏ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు మా ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కాంగ్రెస్ పార్టీకి టీవీ ఛానళ్లు, పేపర్లు లేవని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ మొదలవుతుందని స్పష్టం చేశారు. ఇందులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, సీనియర్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త, కొలుగూరి రాజు, కేతిరి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను సందర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి



స్టేషన్ ఘ న్ పూర్, మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాళ్ల వద్దకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేరుకోగా, జిల్లా కలెక్టర్ రైజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు , ముఖ్యమంత్రిని పూల బొకే లతో స్వాగతించారు.అనంతరం ఆయా స్వయం సహాయక సంఘాల మహిళలు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు.ఈ సందర్భంగా డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన



పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్స్టైల్స్, ఆహార ఉత్పత్తుల స్టాళ్లు, అలాగే విజయ డెయిరీ వారి స్టాల్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉద్యాన వన శాఖల స్టాళ్లను సందర్శించి ముడి సరుకుల సేకరణ, తయారీ, క్రయవిక్రయాల అంశాల వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా జిల్లాలోని 7 మండలాలకు రూ. 2.10 కోట్లతో మంజూరైన ఏడు ఇందిరా మహిళా శక్తి బస్సులను ప్రారంభించి వాటిని బచ్చన్నపేట మండలం రచన మహిళా మండల సమాఖ్య, దేవరుప్పుల మండలం చందన మహిళా మండల సమాఖ్య, ఘనపూర్ (స్టేషన్) మండలం, స్వర్ణవిజయం మహిళా మండల సమాఖ్య, జనగామ మండలం దివ్య జ్యోతి మహిళా మండల సమాఖ్య, లింగాల ఘనపురం మండలం శుభాంజలి మహిళా మండల సమాఖ్య, చిల్పూర్ మండలం భారతి మహిళా మండల సమాఖ్య, నర్మెట మండలం ఉష శ్రీ మహిళా మండల సమాఖ్యలకు ఈ బస్సులను అప్పగించారు. కార్యక్రమంలో ₹ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



### ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించాలి
### డి ఎ లు విడుదల చేసి, పిఆర్ సి ని ప్రకటించాలి
### డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి

గణపురం మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించా లనిడి ఎ లు విడుదల చేసి, పిఆర్ సి ని ప్రకటించాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం డి టి ఎఫ్ గణపురం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి .రాంబాబుఆధ్వర్యంలో మండల కేంద్రం లోని గణపురం ఉన్నత పాఠశాలలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో ఆవేదనతో పెండింగ్ డి ఏ ల కొరకు ఎదురుచూస్తూ నిరాశ చెందుతున్నారని, గత ప్రభుత్వంలో మాదిరిగా ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు విద్యారంగ సమస్యలతో పాటు ఆర్థికపరమైన అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలోనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పాఠశాలల్లో ఉన్న అసౌకర్యాలను లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ వీరన్న, మాట్లాడుతూ జరుగబోయే 10వ తరగతి పరీక్షలు జరిగే సందర్భంగా విద్యార్థులకు గాని,ఇన్విజిలేటర్ లకు గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మేయర్

వరంగల్ టౌన్, మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘన్ పూర్ నియోజక వర్గం లో వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపన కోసం ఆదివారం స్టేషన్ ఘన్ పూర్ మండల పరిధి శివునిపల్లి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య): ఎటువంటి ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్బీ బొలగాని సతీష్ ఆధివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా,దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం చెందిన పుల్లూరి నాగరాజు, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యా తండ గ్రామపంచాయతీ తేజావత్ తండాకు చెందిన తేజావత్ సుమన్, సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం బిక్కుమల్ల గ్రామానికి చెందిన కప్పల చంద్రశేఖర్ అనే ముగ్గురు డ్రైవర్లపై అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సతీష్ హెచ్చరించారు.

# విద్య ,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో 1కోటి 43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ కు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో గుంతలు చేసి మట్టి తరలించడాన్ని గమనించి ఆసుపత్రి వైద్యులను అడిగి ఆగ్రహం వ్యక్తం చేశారు . మట్టి తరలించిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆధునిక వసతులతో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్య బీమా కవరేజీని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరవేయటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి పథకం ప్రజలకు ఉపయోగ పడలేదు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వీడి అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవా దృక్పథం తో వైద్య సేవలు



అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి,పూర్తి స్థాయి వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందించేందకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రూ. 200 కోట్లను ప్రభుత్వం కేటాయించడం సంతోషకరమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు






## ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

హసన్పర్తి, మార్చి 16 మేజర్ న్యూస్, (సూర్య). ఎర్రగట్టు శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆదివారం వరదన్న పేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు దర్శించుకున్నారు. ఐదు రోజులపాటు సాగే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం పార్థసారదాచార్యులు, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, ఆలయ ఈవో వెంకట్రావు, ఆలయ చైర్మన్ వెంకటస్వామి లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ధర్మకర్తలు శీలం రమేష్, కనపర్తి రాజు, పోతరాజు శ్యామల ప్రభాకర్, కొండమీది సంతోష్, దిగుళ్ల సురేష్, ఆటకం శ్రీనాథ్ గౌడ్, చింతల రమేష్, మానుపాటి విజయేందర్, చాగంటి సదానందం, తోట శ్రీనివాస్, సంఘాల ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



### సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం బహుకరణ

### లక్ష 50 వేల రూపాయలతో స్టేజి నిర్మాణం

జఫర్ గడ్, మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 2001- 2002 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి వరకు ఒకే చోట చదువుకున్న విద్యార్థులంతా దాదాపు 23 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అదేవిధంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. చదివిన బడి పరిసరాలను తిరుగుతూ భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన విద్యతో వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అదేవిధంగా తమకు పాఠాలు నేర్పిన గురువులను గు శాలువాలతో సన్మానించి మెమొంటోలు



బహుకరించారు. విద్యార్థులంతా కలిసి స్కూలుకు ఒక లక్ష యాభై వేల రూపాయలతో కళా ప్రాంగణంలో స్టేజి నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే తోటి మిత్రుడు ఏడు దొడ్ల శ్రీధర్ రెడ్డి తన సొంత ఖర్చులతో 50 వేల రూపాయల విలువ గల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని స్కూలుకు అందజేయడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 120 మంది వరకు పాల్గొన్నారు.

# మీకు రాజ్యాంగం అంటే విలువలేదు,
# గవర్నర్ అంటే గౌరవం లేదు

**ప్రజలు పక్కనబెట్టిన పద్ధతుల్లో మార్పు రాకుంటే ఎలా**

**దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు**

**వ్యతిరేకించాల్సిన కేటీఆర్,హరీష్ సమర్ధించడంలో అర్థం ఎంటి**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసిన ఎమ్మెల్యే నాయిని**

**కేటిఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి,**

**నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు**

హనుమకొండ, మార్చి 16 ,మేజర్ న్యూస్ సూర్య: అసెంబ్లీలో స్పీకర్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యాలను సమర్పిస్తున్న కేటిఆర్,హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి లు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి కేటిఆర్,







జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యంగా బద్దమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు. మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారని, ఉద్యమకారులను, వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని తెలిపారు. మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అసెంబ్లీలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధనను సమర్ధిస్తారా అని ప్రశ్నించారు. కెసిఆర్,కేటిఆర్ కి మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల,బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్,హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోడ్ ముగిసిన తొలగని ముసుగు

**అధికారుల నిర్లక్ష్యమే**

**అడ్వాలపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు రాజు**



మల్హార్, మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య :పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేసిన అధికారులు ఎన్నికల కోడ్ ముగిసినా ముసుగులు మాత్రం తొలగించడం లేదు. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఈ నెల 8 వ తేదీతో ఎన్నికల కోడ్ ముగిసినా మండలంలోని కొయ్యూరు లోని దివంగత నేత స్వర్గీయ బెల్లంకొండ మల్హారావు విగ్రహానికి ముసుగు తొలగక పోవడం గమనార్హం. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని అడ్వాలపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్వాల రాజు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు వెంటనే దివంగత నేత స్వర్గీయ బెల్లంకొండ మల్హారావు విగ్రహానికి వెంటనే ముసుగు తొలగించాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన
# పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హార్, మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆకుల లక్ష్మి,ఇందారపు రాజయ్య, ఇందారపు రాజమ్మ బాధిత కుటుంబాలతోపాటు ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇండ్లు కాలిపోయిన ఇందారపు కుమార్, రవి లకు ఆదివారం తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో వారిని పరమార్శించి,ఆర్థిక సాయం





అందజేశారు. అధైర్య పడొద్దు,ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య,కటకం శ్రీనివాస్,కుంట సది,బూడిద రాజా సమ్మయ్య,ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ నూ అవమానించడం సరైంది కాదు



### దళిత స్పీకర్ కాబట్టే ఏకవచనంతో మాట్లాడారు

### కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్

### మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం

గణపురం రూరల్ మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య:అసెంబ్లీ స్పీకర్ నూ అవమానించడం సరైన పద్ధతి కాదనిదళిత స్పీకర్ కాబట్టే ఏకవచనంతో మాట్లాడారనికాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గణపురం మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. పి ఎస్ ఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్. మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు. రైతు విభాగం మండల అధ్యక్షుడు చింతిరెడ్డి సమ్మి రెడ్డి. మాజీ ఎంపీపీ రామేశ్వరరావు. మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్. మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ. ధర్మ రావు పేట గ్రామ పంచాయతీ అధ్యక్షుడు జిలు పురపు సాయిలు. సీనియర్ నాయకులు దుర్గయ్య. మొగిలి శంకర్. బాబు యాదవ్. మామిండ్ల మల్లేష్ యాదవ్. ఎస్ కే జానీ. పరుష రవీందర్. దూడపాక పున్నం. ఓడపెల్లి దేవేందర్. తక్కెళ్ళపల్లి దేవేందర్రావు. ఆలూరి మొగిలి. ఆకుల రవి. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

### కేటిఆర్,జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్దం చేసిన బస్వరాజు సారయ్య

వరంగల్ ప్రతినిధి మార్చి16 మేజర్ న్యూస్(సూర్య) : కాంగ్రెస్ పార్టీ పై,కాంగ్రెస్ నాయకుల పై తప్పుడు వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హెచ్చరించారు.అదివారం టీపీసీసీ ఆదేశాల మేరకు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఅర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు నిరసనగా వరంగల్ చౌరస్తా లో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,కాంగ్రెస్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ చౌరస్తా సెంటర్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మల దగ్ధం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులకి హెచ్చరిక చేస్తున్నాం రాబోయే రోజుల్లో ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు మా ముఖ్యమంత్రి,మంత్రుల పై, కాంగ్రెస్ పార్టీ నాయకుల పై చేస్తే చూస్తూ



ఊరుకోమని తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, బస్వారాజు శిరీష శ్రీమాన్,మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్,జన్ను అరుణ్,జన్ను రవి దామెర సర్వేశ్వర్, ఆడువాల గిరిధర్, బిళ్ళ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు, చాగంటి శ్రీనివాస్, కరాటే ప్రభాకర్, బోలుగొడ్డు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డిటిఎఫ్ గణపురం మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక





గణపురం రూరల్ మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల డిటిఎఫ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేరాల రాంబాబు ఉపాధ్యక్షులు పాశికంటి సురేందర్ఆడపు చంద్రకళ ముక్కెర సుమలతప్రధాన కార్యదర్శి గా అలోతూ రాజుకార్యదర్శులుగా తిరుమల రెడ్డి,శివరాణిసురేష్ బాబుజువేరియాజిల్లా కౌన్సిలర్లు గా వేంకటేశ్వర చారిజయ, లక్ష్మారెడ్డి, కన్వీనర్ గా సదానందం, కండే సుస్మిత అనుషలు ఎన్నికయ్యారు.

## అటల్ జీ యాది లో ఆత్మీయ సమ్మేళనం

### వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



వరంగల్ ప్రతినిధి మార్చి16 మేజర్ న్యూస్(సూర్య): భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం డి కన్వెన్షన్ వరంగల్ లో అటల్ జి యాది లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.బిజెపి వరంగల్,హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్,కొలను సతీష్ రెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ గా వాజపేయ్ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తుచేశారు.శ్యాంప్రసాద్ ముఖర్జీ తో ఉన్న అనుబంధం తో దేశభక్తునిగా మారి,దీన్ దయాల్ ఉపాధ్యాయ బోధనలు విని, భరతమాత రోదనలు చుసి, భారతీయుల ఆవేదన చుసి అజన్మాంతం బ్రహ్మచారీ గా ఉండాలని నిర్ణయించుకున్నారని తెలిపారు.భారత రాజకీయాలలో భావజాలాలకు అతీతంగా అందరి గౌరవాన్ని పొందిన ఏకైక రాజకీయ నాయకుడు వాజ్ పేయి అని అన్నారు. బతికినన్ని రోజులు అజాతశత్రువుగా బతికిన గొప్ప రాజకీయ నాయకుడు.ఆయన యొక్క బావోద్వేగా ఉపన్యాసాలకు మంత్ర ముగ్దులైనారని గుర్తుచేశారు.భారత మాత కన్న అసలు సిసలైన నిజమైన భారతరత్న వాజపేయ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగపురి రాజమౌళి గౌడ్, మంద ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్, దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి, బలరాం, సోడా రమేష్, ప్రోగ్రాం కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి గీత కార్మికుడు మృతి



దేవరుప్పుల మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామానికి చెందిన గూడ ఉప్పలయ్య (57) అనే కల్లుగీత కార్మికుడు రోజు లాగానే ఆదివారం ఉదయం తాటి చెట్లు ఎక్కడానికి వెళ్లి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని జీవన ఆధారం కళ్ళు గీసుకొని కుటుంబాన్ని పోషించుకునేవారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న స్థానికులు చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నేరుగా విలపించారు. ఉప్పలయ్య మృతి చెందాడనే విషయం తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ఉప్పలయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కేజీకేఎస్ జనగామ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ జిల్లా గ్రామ గౌడ సంఘం నాయకులు స్థానికులు కోరారు.

### నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు సమర్పించి ఆశీర్వదించిన - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుకూరి నర్సయ్య - ప్రేమలత దంపతుల కుమారుడు ఉమేష్, మండలంలోని చిన్నమడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాముని నరసింహా స్వామి చెల్లెలు కల్పన నూతన దంపతుల వివాహం దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్ లో జరుగగా నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట దేవరుప్పుల మండల బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్ చింత రవి మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్ మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య ఆలకుంట్ల యాదగిరి కూతాటి నర్సింహులు హనుమంతు యెన్నం చంద్రమౌళి తాటిపల్లి మహేష్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్ కారుపోతుల గిరి చింత నరేందర్ పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



### పేద ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం,, -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర, మార్చి 16, (సూర్య న్యూస్)పేద ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పెద్దవంగర మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు మొత్తం 6,88,500 చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చుల వెసులుబాటు కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేయడం పేద ప్రజలకు వరం అని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్క పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్చార్జి విజయ్ పాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, ముత్తినేని సోమన్న, బండారి వెంకన్న, దాసరి శ్రీనివాస్, కన్నె సంతోష్, సోమాచారి, రమేష్, సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.

# చర్లపల్లి లో పిడిఎస్ బియ్యం పట్టివేత..




### అశోక లైలాండ్ వాహనం 10,4000 విలువ చేసే 40 క్వింటాళ్ల బియ్యం సీజ్ పరకాల పోలీస్ స్టేషన్ కుతరలింపు . ఇద్దరిపై కేసు నమోదు

నడి కూడ మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో ఆదివారం పరకాల పోలీసులు పెట్రోలింగ్ లో భాగంగా గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ వైపు వెళ్తున్న అశోక లైలాండ్ వాహనం పోలీస్ వాహనాన్ని చూసి వెనుతిరిగి వెళ్తున్న క్రమంలో పోలీసులు వాహనాన్ని వెంబడించి పట్టుకొని ఇద్దరూ పంచుల సమక్షంలో వాహనాన్ని పరిశీలించగా పిడిఎస్ రైస్ మరియు ఇద్దరు వ్యక్తులు కలరు .వాహనం నెంబర్: TSO2UD1338 గల వాహనంలో 70 బస్తాలు 40 క్వింటాళ్ల బియ్యం ఒక లక్ష4 వేల విలువచేసే పిడిఎస్ సీజ్ చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి పరకాల స్టేషన్ కు తరలించడం జరిగింది. రేషన్ బియ్యం దందా చేసే నిందితులు చర్లపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి ఐలయ్య. తూర్పాటి శ్రీధర్. గా గుర్తించడం జరిగింది. గ్రామాలలో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించడానికి వెళ్తున్న క్రమంలో వీరిని పట్టుకొని అరెస్టు చేసి వాహనాన్ని మరియు బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ క్రాంతి కుమార్ తెలియజేశారు. గ్రామాలలో ఎవరైనా రేషన్ బియ్యం కొనుగోలు చేసి విక్రయాలు జరిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ తెలియజేశారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్ రావు.

పరకాల రూరల్ మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం హైబోతు పల్లి గ్రామంలో గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు హాజరై విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ , జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల దేవరాజ్ , మాజీ మండల అధ్యక్షులు ముస్కె దేవేందర్ , నాయకులుసంపత్,లింగయ్య,మహేందర్ రెడ్డి,భగత్, సంపత్ రావు,లింగరావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య,
### బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్





పెద్దవంగర, మార్చి 16,(సూర్య న్యూస్)6 గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్పూర్ వస్తున్నాడని బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము, పెద్దవంగర మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ కు ముఖ్యమంత్రి రాకను వ్యతిరేకిస్తూ బిజెపి నాయకులు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాధర్నలో పాల్గొనే పెద్దవంగర మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ తో పాటు మండల కేంద్రంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ ను మరియు బిజెపి నాయకులను అరెస్టు చేయడం కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనమని, అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరని, హామీలు అమలు చేయలేని ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని, అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామికమని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో కట్టొజు భాస్కర్, కోట కుమార్, జాటోత్ శంకర్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పెద్దవంగర, మార్చి 16, (సూర్యా న్యూస్)మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన పొడిశెట్టి మురళి గౌడ్-మిత్ర ల వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, పానుగోటి సోమేశ్వరరావు, రాసాల సమ్మయ్య, కనుకుంట్ల వెంకన్న, తదితరులు ఉన్నారు.

# గృహనిర్బంధంలో రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి రాజయ్య








### పోలీసుల నిర్బంధంలో బిఆర్ఎస్ నేతలు ఎమ్మార్పీఎస్ నాయకులు

ధర్మసాగర్ మార్చి 16 (మేజర్ న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకై పోలీసులు టిఆర్ఎస్ నేతలను, ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తుగా నిర్బంధంలోకి తీసుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో ని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నేతలను, ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ తో పాటు, సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో నిర్బంధించారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ను తన స్వగృహంలోనే హౌస్ అరెస్ట్ చేశారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ని శివునిపల్లిలో ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభ అడ్డుకుంటారని ఉద్దేశంతో పోలీసులు ముందస్తు చర్యగా పలువురు నాయకులు నిబంధనలకు తీసుకున్నారు. చేసింది ఏమీ లేదు చెప్పుకునేది మాత్రం ఎంత ఉంది అన్న చందంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రవర్తిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య తీవ్రంగా విమర్శించారు. ఆదివారం ఉదయం నాలుగు గంటల నుండి తనను హౌస్ అరెస్ట్ లో ఉంచారని అన్నారు.

టిఆర్ఎస్ పార్టీ నాయకులు కడియం శ్రీహరి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో కొంతమందిపై పోలీసులు విసుగల్పి థర్డ్ డిగ్రీ సైతం ఉపయోగించి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని రాజయ్య ఆరోపించారు. ముఖ్యమంత్రి సభ నిర్వహిస్తే పండగ వాతావరణం చేయాల్సింది పోయి కడియం శ్రీ హరి తన మార్కు పాలన అంటూ తెలుగుదేశంలో మంత్రిగా చేసిన సమయంలో ఎలా ఉన్నాడో అలాగే ఘనపూర్ నియోజకవర్గంలో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి సభ నిర్వహిస్తే వీధులన్నీ బంధును తలపించినట్లుగా ఉందని అన్నారు. మావోయిస్టుల ఉద్యమంలో గ్రామాలన్నీ పోలీసుల పహారాల్లో గతంలో ఉండేటివి అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కడియం శ్రీహరి నియోజకవర్గం మావోయిస్టులు ఉన్న సమయాన్ని గుర్తు చేసినట్లుగా పరిపాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. కడియం శ్రీహరి వ్యతిరేకంగా మాట్లాడితే అరెస్టు చేయడంతో పాటు చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఇందుకు కోకొల్లలుగా ఉదాహరణలు ఉన్నాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నేతలను, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను, పలువురు ఆటో డ్రైవర్ల సైతం పోలీసుల నిర్బంధంలో ఉన్నారని అన్నారు. మడికొండలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లా స్థాయి నాయకులను నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ నాయకులను, ఆటో డ్రైవర్లను, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను నిర్బంధంలోకి తీసుకొని మరో మారు ప్రజలపై కడియం మార్కును చూపిస్తున్నాడని ఆయన ఆరోపించారు. అరెస్టులకు కేసులకు భయపడేది లేదని కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, అధికారం కడియం శ్రీహరికి శాశ్వతం కాదని ఆయన హితవు పలికారు. ఇంద్రమ్మ రాజ్యంలో సుఖ సంతోషాలతో ఉండాల్సిన ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ కడియం శ్రీహరి మరో మారు దళిత దొరగా చలామణి అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని రాజయ్య ఆరోపించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన పులిగిల్ల సోమనర్సయ్య - మంగమ్మ దంపతుల కుమారుడు సంపత్ - రాధిక వివాహం దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో జరుగగా వారిని, మండల కేంద్రానికి చెందిన చిలుకూరి నర్సయ్య - ప్రేమలత దంపతుల కుమారుడు ఉమేష్, మండలంలోని చిన్నమదూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కామిని నర్సింహా స్వామి చెల్లెలు కల్పన వివాహం మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్ లో జరుగగా ఇరువురి వివాహ వేడుకలకు వేరువేరుగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట ఓయూ జేఏసి నాయకుడు ఇప్ప పృధ్వీరెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్ మాజీ యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ తోటకూరి రమేశ్ గొడిశాల శ్రీను పత్తేపురపు శేఖర్ వెంకన్న మహేందర్



యాకస్వామి యాకన్న నరేష్ కిష్టయ్య బాబు రంజిత్ మహేష్ ఎల్లయ్య సందీప్ ఉపేందర్ సైదులు భాస్కర్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన లింగాల తిరుపతి...



నడి కూడ మార్చి 16 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం కౌకొండ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోల్కొండ రవిరాణి దంపతుల కుమారుడు గోల్కొండ నరేష్ మానస వివాహ మహోత్సవ వేడుకలలో బి ఆర్ ఎస్ పార్టీ నడికుడ మండల అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి మండల కన్వీనర్ లింగాల తిరుపతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు వారితో బి ఆర్ ఎస్ నాయకులుతోగరు శ్రీనివాస్, ఎండి శరీఫ్, గోల్కొండ చిరంజీవి, చిన్ని, గోల్కొండ లక్ష్మన్న,బుర్ర రాజు,గురిజాల తిరుపతి,గోల్కొండ రమేష్ చౌళ్ళ కృష్ణారావు, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్టులను నిరసిస్తూ రోడ్డుపై టైర్లను తగలబెట్టి నిరసన వ్యక్తం చేసిన నాయకులు



ధర్మసాగర్ మార్చ్ 16 (మేజర్ న్యూస్) ఎమ్మార్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్ లో నివసిస్తూ సోంపల్లి అన్వేష్ మండలాధ్యక్షుని నేతృత్వంలో రోడ్డుపై టైర్ లను కాల్చి రాస్తారోకో చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు వద్ద మెయిన్ రోడ్డు పై ఆదివారం టైర్లు కాల్చిన నాయకులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ నక్క రమేష్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ గారు ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగలను ఏబిసిడి వర్గీకరణ చేయకముందే పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేసి ఉద్యోగాలను ఇస్తున్న దృశ్య గత కొంతకాలంగా మీరంతా రిలే నిరాహార దీక్షలు చేశారు. ఆదివారం ముఖ్యమంత్రి సమావేశం ఉండడంతో పోలీసులు ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడంతో మిగిలినవారు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



భీమదేవరపల్లి, మార్చి 16(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని స్వతంత్ర సమరయోధుల భవనంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2002-03 సంవత్సరంలో ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. సుమారు 23 సంవత్సరాల తర్వాత అందరూ ఒక వేదికపై వచ్చి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఉద్యోగ, వ్యాపారరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి వాళ్లు కూడా దశాబ్దాల తర్వాత కలవడంతో ఒకరిని ఒకరు ఆలింగణం చేసుకొని తన్మయత్వంలో మునిగితేలారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆగయ్య, పాప, సత్యనారాయణ, విద్యార్థులు సురేష్, రమేష్, శ్రీనాథ్, సతీష్, ప్రవీణ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో సీఎం బహిరంగ సభకు మహిళల తరలింపు



ఎంపీడీవో అనిల్ కుమార్





ధర్మసాగర్ మార్చి 16 ( మేజర్ న్యూస్)పండుగ వాతావరణం లో సీఎం బహిరంగ సభకు మహిళలు తరలి వెళ్తున్నారని ధర్మసాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ తెలిపారు. ధర్మసాగర్ మండలంలోని స్వర్ణ జ్యోతి మహిళా సమాఖ్య ద్వారా మండలంలోనీ అన్ని గ్రామాలకు కలిపి 42 బస్సులను కేటాయించాలని ప్రతి బస్సులో 65 మంది ప్రయాణికులు సభాస్థలికి చేరుకుంటారని ఎంపీడీవో తెలిపారు. మండలంలోని 19 గ్రామాలకు బస్సులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. ప్రతి బస్సు పై డ్రైవర్ నెంబర్ తో పాటు ఆయా గ్రామాల రూట్లను డిస్ప్లే చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల్లోని ప్రతి గ్రూప్ కు ఇద్దరు చొప్పున కచ్చితంగా ఈ సభకు తరలి వెళ్లాల్సిందిగా ఐకెపి సిబ్బంది మహిళలకు తెలిపారు. మండలంలోని కేతంపల్లికి రెండు బస్సులు, సోమదేవరపల్లికి రెండు బస్సులను అదనంగా పంపించినట్లు ఎంపీడీవో తెలిపారు. మహిళల సౌకర్యార్థం అరటిపండు, కోడిగుడ్డు, బగారా రైస్, పెరుగు ,వాటర్ బాటిల్ ప్రతి మహిళకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలను పరిశీలించేందుకై ఏపిఓ సందీప్ కుమార్ డీపీఎంలో అనిల్ కుమార్ శ్రీకాంత్ లతోపాటు ఏపీఎం అనిత గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా భోజన ఏర్పాటుతోపాటు ప్యాకింగ్ లో చేపించారు. సీఎం సభకు తరలి వెళ్తున్న వారు ఆకలికి దప్పికకు ఓర్చుకునేందుకై ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొని బస్సులను తరలించేంతవరకు మహిళలు వెంటే ఉన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి

### - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య):అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం అందించాలని పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల పాలకుర్తి కొడకండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం అండగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని 76 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.26 లక్షల 80 వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల, సోషల్ మీడియా, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను భారాన్ని తగ్గించాలి



మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):నూతనంగా ఏర్పడిన మరిపెడ మున్సిపాలిటీలో కొంతమందికి పాత గ్రామపంచాయతీ బిల్లు వేస్తున్నారని,కొంతమందికి మాత్రం కమర్షియల్ టాక్స్ అధికంగా వసూలు చేస్తున్నారని దాంతో ఇంటి పన్నుల భారంతో ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని మరిపెడ పట్టణ వ్యాపారస్తులు ప్రభుత్వ డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ ను ఆదివారం వారు కోరారు. మున్సిపల్ పారిశుద్ధ్య యంత్రాలు ప్రారంభం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల వెంకటేశ్వర్లు ఇంటి పన్నుల గురించి ఎమ్మెల్యేకు వివరించడంతో సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డిని ఆదేశించారు

## కరెంట్ షాక్ తగిలి యువకుడి దుర్మరణం



పెద్దవంగర, మార్చి 16, (సూర్యా న్యూస్)ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన శ్రీరామ్ సోమన్న వయసు 25 సంవత్సరాలు గల యువకుడు ప్రమాదవశాత్తు మరణించాడు.. ఆదివారం తెల్లవారుజామున తన ఇంటి ముందు రేకుల క్రింద ఉన్న దండెం తీగ మీద షాట్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని తన సోదరుడు యాకాంబ్రం తెలిపారు. దీంతో పెద్ద వంగలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఉప్పుల సామ్రాట్ ఎస్.వి డిజిటల్ ల్యాండ్ సర్వే నూతన కార్యాలయం ప్రారంభం

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు






దేవరుప్పుల మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య):దేవర్పుల మండల కేంద్రంలోని మండల కేంద్రానికి చెందిన ఉప్పుల సామ్రాట్ డీసీఈ బీటెక్ సివిల్ ఇంజనీర్ నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ ల్యాండ్ సర్వే కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి డిజిటల్ సర్వే కార్యాలయాన్ని ప్రారంభించి ఉప్పుల సామ్రాట్ ను ఆశీర్వదించారు. డిజిటల్ ల్యాండ్ సర్వేయింగ్ లో మంచి ప్రతిభ చూపుతూ రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ భూములకు సంబంధించిన డిజిటల్ కొలతలను నిర్వహించడంలో తన మేధో శక్తిని ఉపయోగించి అందుబాటులో ఉంటూ ల్యాండ్ సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేష్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు కుతాటి నర్సింహులు జోగు సోమనర్సయ్య సుడిగెల హనుమంతు తాటిపల్లి మహేష్ మాజీ సర్పంచ్ చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య జోగు ఐలుమల్లు శీల తిరుమలేష్ కారుపోతుల గిరి ఉప్పుల పర్శురాములు, మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్ యువజన నాయకులు జోగు కిరణ్ ఉప్పుల రోహిత్ ఉప్పుల సాయి సామ్రాట్ తల్లిదండ్రులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):ముదిరాజ్ మహా సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చెల్లా మహాదేవ ఆధ్వర్యంలో ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ వినతి పత్రం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు చేప పిల్లల పంపిణీకి బదులు నగదు అందజేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు నీలం దుర్గేష్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్, జిల్లా కార్యదర్సులు మారబోయిన రాంభద్రం,పంజా వెంకన్న,పిట్టల ధనుంజయ్,ఏడరా బోయిన సూరయ్య,మండల అధ్యక్షులు బయ్యా ఉపేందర్,లింగాల పిచ్చయ్య,గంగారాబోయిన శ్రీనివాస్,మారబోయిన లక్ష్మినారాయణ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## గూడూరు లో టిడబ్ల్యూజేప సభ్యత్వ నమోదు

### ప్రతి ట్రైబల్ జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాలి - రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వేంకట్ నాయక్

గూడూరు మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వేంకట్ నాయక్ ఆదేశాల మేరకు గూడూరు మండలం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ ఆద్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా టిడ్ల్యూజేఏ సభ్యత్వం ను హెచ్ఎంటీవీ రిపోర్ట్ నరసింహన్ నాయక్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ గూడూరు మండలం లో ఉన్న ప్రతి ట్రైబల్ జర్నలిస్టులు ఈ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని తమ పేరును నమోదు చేసుకోవాలని, ఈ సభ్యత్వం కార్యక్రమం ఈరోజు నుండి వారం రోజులపాటు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. టిడబ్ల్యూజేఏ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్,జిల్లా కోశాధికారి తేజావత్ ప్రమోద్ నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య మంగీలాల్ నాయక్, జిల్లా ప్రచార సహాయ కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, శ్రావన్ కుమార్,బానోత్ రామన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ






### - ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తాం
### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాల అందించడంలో కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్,డోర్నకల్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మున్సిపల్ కేంద్రం ఆడిటోరియంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ తెల్లారిందని వారి బూటకపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజానీకం మోసపోయిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే తెలంగాణ పునర్నిర్మాణం జరుగుతుందని రాష్ట్రం అప్పుల ఊబిలో కురుకపోయి ఉన్నా ప్రజలకి తూచా తప్పకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గడిచిన 16 నెలలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు,రూ.500 సిలిండర్ సబ్సిడీ ఇస్తున్నామని,రైతులకు రుణమాఫీ రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల్లో కాంగ్రెస్ నుంచి పేరు గయించిందన్నారు. అందులో భాగంగానే నిరుపేదలకు మరిపెడ మండలంలో మంజూరైన 52 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో యువత భవిష్యత్తు కోసం 52 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అబద్దాల ప్రభుత్వమని పదేళ్లపాటు తెలంగాణ ప్రజానీకానికి మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే వడ్డీ లేని డ్వాక్రా రుణాలు,సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చేయూత ఇలా మహిళ అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్మ యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలములు,కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,మండల నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి, గంధసిరి బిక్షపతి,అలవాల ఉపేందర్,అప్సర్,రవికాంత్, పరశురాములు,గుండగాని వెంకన్న,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు సురేష్, మరిపెడ తాసిల్దార్ సైదులు, ఆర్ఐ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కళ్యాణ మండపం కోసం స్థల పరిశీలన



భీమదేవరపల్లి, మార్చి 16(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమ్మక్క గుట్ట వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపం ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిణి ఏ. శ్రీలత ఆదివారం పరిశీలించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంబేద్కర్ కళ్యాణ మండపానికి స్థలాన్ని పరిశీలించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట అంబేద్కర్, ప్రజా సంఘాల నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య, చెప్యాల ప్రకాష్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి, కండె సుధాకర్ ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన - రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





దేవరుప్పుల మార్చి 16 మేజర్ న్యూస్ (సూర్య)దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన రుద్రోజు ఊర్మిళ - వీరన్న ల ద్వితీయ కుమారుడు శ్రవణ్ కుమార్ - పావని ల వివాహం పర్వతగిరి గాయత్రి గార్డెన్స్ లో నిర్వహించారు. అలాగే మండలంలోని ధరావత్ తండా గ్రామం చింతబాయి తండా కు చెందిన కునుసోతు రాములు - సుగుణ ల కనిష్ఠ పుత్రిక వివాహం చింతబాయి తండాలో నిర్వహించగా వారి వివాహ వేడుకలకు ఆదివారం వేరువేరుగా హజరై నూతన వధూవరుకు పట్టు వస్త్రాలను సమర్పించి అక్షింతలు వేసి ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరుప్పుల మండల బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్ చింత రవి మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్ మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య ఆలకుంట్ల యాదగిరి కూతాటి నర్సింహాలు సుడిగెల హనుమంతు అనంతోజు కృష్ణమూర్తి యెన్నం చంద్రమౌళి మాజీ సర్పంచ్ గేమా నాయక్ దేవా నాయక్ గండిపెల్లి యాకన్న దౌపాటి యాకన్న తాటిపల్లి మహేష్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్ కారుపోతుల గిరి చింత పరుశరాములు చింత నరేందర్ పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

# వంగర గురుకులంలో వార్షికోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి, మార్చి 16(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ పథకంలో భాగంగా శనివారం కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ పథకానికి వంగర కళాశాలను ఎంపిక చేసి అత్యున్నత ప్రమాణాలతో విద్యార్థులకు మౌలిక వసతులను అమలు చేస్తున్నట్లు చెప్పారు. పీఎం శ్రీ పథకానికి వంగర గురుకులాన్ని ఎంపిక చేయడం వంగర గ్రామానికే గర్వకారణం అన్నారు. అభయ ఫౌండేషన్ స్థాపకులు బాలచంద్ర స్వామీజీ, టి ఆర్ ఈ ఐ ఎస్ సంస్థ కార్యదర్శి రమణకుమార్ సహకారంతో పిల్లల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచడానికి, జ్ఞానాన్ని పెంపొందించడానికి అద్భుతమైన సరస్వతి నిలయమైన గ్రంథాలయాన్ని కళాశాలలో ఏర్పాటుచేసి నేటితో సంవత్సరం పూర్తయిందన్నారు. పీఎం శ్రీ లో భాగంగా పాఠశాలలో మ్యాథ్స్ సర్కిల్, సైన్స్ సర్కిల్, యూత్ క్లబ్ లు, జ్ఞానాభివృద్ధి కార్యక్రమాలు, స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవడమే కాకుండా ఫీల్డ్ విజిట్, వివిధ ప్రాంతాలకు వెళ్లి అనుభవ పూర్వకమైన విషయ పరిజ్ఞానాన్ని సృజనాత్మక శక్తిని



పిల్లల్లో కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ముందుండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నూతన యంత్రాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే



మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీలో నూతనంగా కొనుగోలు చేసిన పారిశుద్ధ్య



యంత్రాలను ఆదివారం ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ ప్రారంభించారు.కొత్త యంత్రాలలో ఒక డోజర్,ఒక ట్రాక్టర్,రెండు ట్రాలీలు ఉన్నాయి.అంతేకాకుండా మున్సిపాలిటీలో నివాసం ఉంటున్న ప్రజలు తప్పనిసరిగా టాక్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెల్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మండల నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి, గంధసిరి బిక్షపతి, అలవాల ఉపేందర్, అప్సర్, రవికాంత్, పరశురాములు, గుండ గాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు సురేష్, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి,మున్సిపల్ వివిధ శాఖ అధికారులు,సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు

# గుండెపుడిలో భూ అక్రమాలను ఆపాలి...!

## - గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు భయ్య సోమయ్య



మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ప్రజలు, యువతీ యువకులు మన గ్రామ అభివృద్ధి కోసం ఎన్నుకున్న మాజీ సర్పంచ్ గ్రామాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతను మరిచి, భూములను అక్రమంగా అమ్ముకునే కుట్రలో విలీనం అయ్యారని గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు బయ్యా సోమన్న ఆరోపించారు. అధివారం మరిపెడ మండల కేంద్రము లో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో బయ్య సోమయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా గిరిజనులు నివసిస్తున్న భూములను గజాలుగా మార్చి అమ్మడం న్యాయమా...? పాఠశాల భూమిని కబ్జా చేసి అమ్ముకున్నాడనీ, అమాయకపు గిరిజనులను బెదిరిస్తూ వారి భూములను ఎటువంటి కనికరం లేకుండా విక్రయిస్తున్నాడని విమర్శించారు.

**ఎవరా ఈ వ్యక్తి? మన గ్రామానికి ఏం చేశాడు...?**

పట్నం నుంచి వచ్చి గ్రామాన్ని పుట్టినిల్లు అని చెప్పుకుంటూ,భూములను వ్యాపారం చేసుకోవడం ఎంతవరకు సమంజసం మాన్నారు...?ఈ పరిస్థితిని చూస్తుంటే, "గ్రామంలో ఖాళీగా ఉన్న భూములు,గుట్టలు, చెరువులు అన్నీ మా తాత ఎంత్తలవీ,ఇచ్చినవే అన్నట్లు ఈయన వ్యవహారం మారుతోందన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ, అభివృద్ధి పేరిట గ్రామానికి వెన్నుపోటు పొడవడం ఎంతవరకు న్యాయంమన్నారు...? మేధావులు,యువతీ యువకుల్లారా.. మన గ్రామ భవిష్యత్తును,మన పిల్లల ఆశయాలనుఒక దొర మనపై విక్రయించేశాడు.పిల్లలు ఆడుకునే స్థలాన్ని కూడా అమ్ముకునే వరకు దిగజారాడు.ఇప్పుడెందుకు తిరిగొచ్చాడు? గ్రామాన్ని అభివృద్ధి చేయడానికా, లేక తన ఆస్తులను కాపాడుకోవడానికా? గమనించగలరని వారు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుడిపూడి నవీన్ రావు



మరిపెడ,మార్చి 16,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం గిరిపురం,పూసల తండాలో బాదావత్ వెంకన్న- కంసేలి కూమార్తె అనిత-రాహుల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు పట్ల మల్లయ్య,మాజీ సర్పంచ్ బాదావత్ సరోజ వెంకన్న,బిఆర్ఎస్ నాయకులు పెద్దబోయిన సమ్మయ్య,రాంపూరం రాజు గారు,మంగీలాల్,సుమన్ తదితరులు

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





**-మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

శాయంపేట, మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని, శాయంపేట మండలంలోని గ్రామాలు అభివృద్ధి పరచడం ప్రజా ప్రభుత్వం లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని మాందారిపేట, కొత్తగట్టు సింగారు, పెద్దకోడెపాన, జోగయపల్లి, మైరారం, శాయంపేట, పత్తిపాక, నేరేడుపల్లి క్యాబ్రపల్లి వసంతాపూర్, గంగనీణిగూడెం కొప్పుల గ్రామాల్లో రూ. 7.74కోట్ల నిధులతో సీసి రోడ్లను, బిటి రోడ్డు పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలోనే మారుమూల గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రజల ప్రతి అవసరాన్ని చీల్చేడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడికి అందేలా చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. మహిళలు అర్థికంగా ఎదిగేందుకు సిఎల రేవంత్ రెడ్డి ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంతో మహిళా సంఘాలకు బస్సులను అంతజేశారన్నారు.అనంతరం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.5.96 లక్షల విలువచేసే చెక్కులను అందజేశారు. అనంతరం మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పిట్టల రముపతి, పల్లనంతోష్ చిలుకల తిరుపతి, సతీష్, రవి, దైనంపల్లి ప్రకాషీలతో పాటు మరో 20 మంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేదాడు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పణిచంద్ర, ఏఓ గంగాజము, తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్ర ప్రకాష్, మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, జడ్పిటిసి చల్ల చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, నాయకులు సామల మధుసూదన్, బాసని మార్కండేయ, నిమ్మల రమేష్, కృష్ణమూర్తి, మారేపల్లి కట్టయ్య, రాజేందర్, రాజు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి , మార్చి 16, మేజర్ న్యూస్ సూర్య :పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన గుగులోత్ తార - వీరన్న నాయక్ కూతురు మధుప్రియ - నరేష్ ల వివాహం మరియు జే ఆర్ ఆర్ గార్డెన్ లో బట్టుతండా మాజీ సర్పంచ్ బట్టు అమ్మీ ఈరన్న కుమారుడు రంజిత్ - స్నేహ ల అదేవిధంగా గాయత్రీ గార్డెన్ లో దేవరుప్పుల మండలం ధర్మపురం ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఎర్రబెల్లి దయాకర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పి ఎ సి యస్ ఛైర్మన్ మనోజ్ గౌడ్ మాజీ ఎంపిపి లూనావత్ కమల పంతుల మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షుడు రంగు కుమార్ గంధం బాలరాజు నాగుల బాబు ఇస్లావత్ హరీష్ నాయకులు ,యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం

రాయపర్తి, మార్చి 16(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము ఉప్పెశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఓదార్చే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

